మహిళ మృతిపై డిప్యూటీ డీఎంహెచ్‌వో విచారణ

ఆపరేషన్ చేసేందుకు ఆసుపత్రికి అనుమతి లేదు

వెంటిలేషన్ ఉంటే రోగి బతికేది డిప్యూటీ డీఎంహెచ్‌వో

సత్తుపల్లిటౌన్, మే 3: పట్టణంలోని ఎస్‌వీసీ ఆసుపత్రిలో వైద్యం వికటించి ఈనెల 1న మహిళ మృతి చెందడంపై శనివారం డిప్యూటీ డీఎంహెచ్‌వో సీతారాం విచారణ చేపట్టారు. ఈ నెల 1న ఆంధ్రాకు చెందిన టీ.జ్యోత్స్న కడుపు నొప్పితో సత్తుపల్లికి కుటుంబ సభ్యులతో కలిసి పట్టణంలోని ఎన్టీఆర్ కాంప్లెక్స్ రోడ్డులోని స్కానింగ్‌సెంటర్‌లో స్కానింగ్ చేయించుకొని ఎదురుగా ఉన్న ఎస్‌వీసీ ఆసుపత్రిలో చేరింది. ఆసుపత్రిలోని వైద్యులు అదేరోజు ఆ మహిళకు ఆపరేషన్ చేశారు. ఆపరేషన్ చేసిన రెండోరోజు మహిళ మృతిచెందింది. దీంతో మహిళ బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ విషయమై డిప్యూటీ డీఎంహెచ్‌వో ఆసుపత్రిలో విచారణ చేపట్టారు. ఆసుపత్రి నిర్వాహకుడు వైద్యుడు వర్షిత్, ఆపరేషన్ చేసిన వైద్యులు వినిస్‌కృష్ణ, ఎనస్తీసియన్ కిరణ్‌ను విచారించారు. తుది నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తానని, అనంతరం చర్యలు ఉంటాయని తెలిపారు. ఆపరేషన్ చేసేందుకు ఆసుపత్రికి అనుమతి లేదని, ఆసుపత్రి వైద్యుడు ఇకపై సర్జరీలు చేయడానికి కానీ, 8కి మించి బెడ్లు వేసి నిర్వహణ చేయడం కానీ చట్టరీత్యా నేరమన్నారు. వెంటిలెషన్ ఉంటే మహిళ బ్రతికేదని పేర్కొన్నారు.

సారూ.. ఇల్లు ఉన్నోళ్లకే ఇల్లా? మాకు ఇవ్వరా..?

ముదిగొండలో డిప్యూటీ సీఎం భట్టిని ప్రాధేయపడిన మహిళలు

ముదిగొండలో ఇందిరమ్మ ఇండ్ల గురించి భట్టిని ప్రాధేయపడుతున్న మహిళలు

మధిర, మే 3 : 'భట్టి సారూ.. ఇల్లు ఉన్న వారికే మళ్లీ మళ్లీ ఇల్లు ఇస్తున్నారు. లేని వారికి ఇల్లు ఇవ్వరా? మాలాంటి పేదవారికి ఇల్లు ఇవ్వకపోతే ఎలా సార్' అంటూ ముదిగొండ మండలంలో శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను పలువురు మహిళలు ప్రాధేయపడ్డారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితా తయారైందని వారం రోజులుగా బహిరంగంగా చర్చించుకుంటున్న నేపథ్యంలో దరఖాస్తు చేసుకున్న పలువురు మహిళలు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో కొందరు మహిళలు భట్టి విక్రమార్కను కలిసి ఇండ్ల సమస్య గురించి విన్నవించారు. ఉన్నవారే ఇల్లు కట్టుకుంటే.. మాలాంటి వారికి ఇల్లు ఎప్పుడు మంజూరు చేస్తారని అడిగారు. ఇప్పటికే అందరికీ ఇండ్లు మంజూరైనట్లు మా ఊర్లో చెప్పుకుంటున్నారని, మీరు మాకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం భట్టి.. ఎవరికి ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాలేదని, ఎవరో చెప్పిన మాటలు నమ్మొద్దని చెప్పి వెళ్లిపోయారు. దీంతో మహిళలు అక్కడి నుంచి వెనుదిరిగారు.

అంకితభావంతో విద్యాబోధన చేయాలి

వైరాటౌన్, మే 3: రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అంకితభావంతో బోధన చేయాలని ఇంటర్ బోర్డు జాయింట్ సెక్రటరీ సీహెచ్.యాదగిరి తెలిపారు. ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణప్రసాద్ ఆదేశానుసారం ఖమ్మం జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియామకం అయిన తర్వాత శనివారం వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల గురించి కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అడ్మిషన్ల ప్రచార ఫ్లెక్సీ, కరపత్రాన్ని ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్, సిబ్బంది ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నవీనజ్యోతి, అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

సత్తుపల్లిటౌన్, మే 3: మండలంలోని చెరుకుపల్లి, తుమ్మలనగర్ గ్రామాల్లో గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడుభూములకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా గిరిజనులు పోడు కొట్టి సాగు చేసుకుంటున్నారన్నారు. పేద గిరిజనులైన వారి పట్ల ఫారెస్ట్ అధికారులు సాగు చేసుకుంటున్న భూముల్లో మొక్కలు నాటడానికి ప్రయత్నిస్తే గిరిజనులు అడ్డుకున్నారని, వారిపై కేసులు పెట్టారని కలెక్టర్‌కు వివరించారు. తాటి వీరభద్రం, గడ్డం కృష్ణయ్య, తాటి రాజమ్మ, భద్రమ్మ, రాజు, కూరం భద్రమ్మ పాల్గొన్నారు.

వీరబాబును పరామర్శించిన బెల్లం వేణు

ఖమ్మం రూరల్, మే 3: శుక్రవారం రాత్రి వీచిన గాలిదుమారానికి మండలంలోని గూడూరుపాడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువజన నాయకుడు వీరబాబు ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ శనివారం ఇంటిని పరిశీలించి వీరబాబును పరామర్శించారు. వీరబాబును ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట నాయకులు అమ్మిరాజు, వెంకన్న, వెంగళరావు, వెంకటేశ్వర్లు, వెంకటనారాయణ ఉన్నారు.

రైతులు అధైర్య పడొద్దు

కూసుమంచి, మే 3: అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులు అధైర్యపడవద్దని వ్యవసాయశాఖ అధికారి రామడుగు వాణి అన్నారు. మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతుల వివరాలను సేకరించారు. ఆమె మాట్లాడుతూ రెండు రోజుల పాటు ఆరబెడితే మళ్లీ మంచిగా అవుతాయని అధైర్య పడాల్సిన పనిలేదన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా గన్నీ బ్యాగులు, పట్టాలు అందుబాటులో ఉంచామన్నారు. చేగొమ్మ కొనుగోలు కేంద్రంలోకి నీరు రావటంతో ధాన్యం తడిసిపోయాయని తెలిపారు. ఏవో వెంట ఏఈవోలు ప్రియాంక, వంశీ రైతులు ఉన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

ఉద్యోగ అవకాశం

* ఇండియాలో అత్యంత నమ్మకం మరియు విశ్వసనీయత గల ఇన్సూరెన్స్ కంపెనీలో (Life / Health / Vehicle). Team Leaders కొరకు చూస్తున్నాము (ఇన్సూరెన్స్ ఎక్స్‌పీరియన్స్ ఉన్నవారికి 25 వేలు శాలరీ + 8 రకాల ఇన్సెంటివ్). అర్హత : 10th పాస్ అయినా స్త్రీ / పురుషులు 30 నుంచి 70 సంవత్సరాల గలవారు. హౌస్‌వైఫ్ / రిటైర్ & సెల్ఫ్ ఎంప్లాయిస్ / చార్టెడ్ అకౌంటెంట్ / ఆడిటర్ / రియల్‌ఎస్టేట్, పోస్టల్ & చిట్‌ఫండ్ ఏజెంట్స్ / ప్రైవేట్ ఎంప్లాయిస్, RMP / ఆడిట్, టాక్స్ కన్సల్టెంట్. ఇలా High & Second Income కొరకు చూస్తున్నవారు కాల్ చేయగలరు. 9550951761 & 7780662996
KMM -

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

FINANCIAL SERVICES

★Sharing-Properties available for Private Finance and Bank Loans around Hyderabad. Visit at KPHB Office. Ph: 7032631468.
NT-336491- All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

రూ.21 వేల కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్

డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క

మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, ఖమ్మం: భట్టిని సన్మానిస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

బోనకల్లు, మే 3: రాష్ట్రంలో రూ.21 వేల కోట్లతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రభుత్వం మంజూరు చేసిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. శనివారం మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఈస్కూల్స్ ఏర్పాటుతో రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యాబోధన, అప్రతిభా పాటవాలతో ప్రపంచంతోనే పోటీ పడే విద్యార్థులను తీర్చిదిద్దడమే ఈ స్కూల్స్ ఉద్దేశ్యమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 58 రెసిడెన్షియల్ స్కూల్స్‌ను మొదటి సంవత్సరంలోనే మంజూ రు చేసిందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీజ, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, డీపీవో ఆశాలత, ఆర్‌అండ్‌బీ ఈఈ తానేశ్వర్, తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్, ఎంపీడీవో రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ముదిగొండ, మే 3: మండలంలో పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శనివారం శంకుస్థాపన చేశారు. తొలుత మల్లన్నపాలెంలో రూ. 80 లక్షలతో పున:నిర్మించనున్న రామలింగేశ్వర స్వామి ఆలయానికి, బాణాపురం గ్రామంలో రూ. 8.50 కోట్లు, 6.70 కోట్ల రోడ్డు నిర్మాణ పనులకు, ముదిగొండలో రూ.22 కోట్లతో నిర్మించనున్న 50 పడకల ఆస్పత్రికి, రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న పాల శీతలీకరణ కేంద్రం, ప్రహరీ గోడ నిర్మాణ పనులకు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారభించి నాణ్యతతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పీ.శ్రీనివాస్‌రెడ్డి, ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి కళావతిబాయి, తహసీల్దార్ సునీత ఎల్జెబిత్, ఎంపీవో వాల్మీకి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు అండగా ప్రభుత్వం

ఖమ్మం, మే 3 : ఉద్యోగులు, ప్రజల పక్షాన ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని, వారిని కాపాడుకోవడం తమ బాధ్యత అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో తనను కలిసిన ఉద్యోగసంఘ నాయకులు, ఉద్యోగులనిద్దేశించి మాట్లాడారు. పెండింగ్ సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు సైదులు, రవీంద్రప్రసాద్, జయపాల్, విజయకుమార్, ప్రకాష్‌రావు, రమేష్, శ్రీనివాస్, రవికుమార్ పాల్గొన్నారు. అదేవిధంగా డిప్యూటీ సీఎంను బీసీ ఉద్యోగుల సంఘం, బీసీ కుల నాయకులు కలిసి సన్మానించారు.

పాలిసెట్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

మధిర, మే 3: మండలంలోని ఖాజీపురంలో గల పాలిటెక్నిక్ కళాశాలలో పాలిసెట్-2025 అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కే.సాంబయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలిసెట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినీ, విద్యార్థులకు ఈ శిక్షణకు అర్హులన్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. ఈ నెల 13న పాలిసెట్ పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు 9010222181 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

కొణిజర్ల, మే 3: మండలంలోని తనికెళ్ల గ్రామంలోని గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆర్‌సీవో అరుణకుమారి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రజిత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకాం, బీకాం(కంప్యూటర్స్), బీఎస్సీ(ఎంపీసీ, ఎంపీసీఎస్, ఎంఎస్‌డీఎస్), లైఫ్‌లైన్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి గల విద్యార్థులు దోస్త్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో చేరాలి

వైరాటౌన్, మే 3: వైరా పట్టణంలోని వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ నవీన్‌జ్యోతి తెలిపారు. ఇంటర్ బోర్డు ఆదేశాల ప్రకారం మే 1వ తేదీ నుంచి అడ్మిషన్లు తీసుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు కళాశాల ఉత్తీర్ణత శాతాన్ని, కళాశాల వివరాలతో కూడిన కరపత్రాలు, ఫ్లెక్సీలతో ప్రచారం చేశారు.

సకాలంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం, మే 3 : ఖమ్మం నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులన్నింటినీ నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ పట్ల అధికారులు దృష్టి సారించాలని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నా రు. శనివారం ఖమ్మం కలెక్టరేట్‌లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, డీఎఫ్‌వో సిద్ధార్థవిక్రమ్‌సింగ్‌తో కలిసి ధాన్యం కొ నుగోలు, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, జాతీ య రహదారుల పురోగతి, వెలుగుమట్ల అర్బన్ పార్క్, పర్యాటక అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పక్కాగా జరగాలని, 3లక్షల 50వేల క్యూసెక్కుల వరద ఉధృతి తట్టుకునేలా 8.5 కిలోమీటర్లకు పైగా రిటైనింగ్ వాల్ రెండువైపులా పూర్తి చేయాలన్నారు. ఖమ్మం ఖిల్లా రోప్ వే పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఇరిగేషన్, మునిసిపల్, టూరిజం, వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, ఇతర అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

49వ డివిజన్ మామిళ్లగూడెంలో రూ.60 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, స్మార్ట్ డ్రైన్‌లు, 7వ డివిజన్ టేకులపల్లిలో రూ.40.40 లక్షల వ్యయంతో నిర్మించనున్న స్మార్ట్ డ్రైన్, కల్వర్ట్ నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల శంకుస్థాపన చేశారు.

మున్నేరు భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించాలి

మాట్లాడుతున్న అల్లిక వెంకటేశ్వరరావు

ఖమ్మం సిటీ, మే 3 : ఖమ్మం మున్నేరు భూ నిర్వాసితులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని, అప్పటి వరకు పనులు నిర్వహించొద్దని హైకోర్టు ఇచ్చిన స్టే ఉత్తర్వులను పరిగణలోకి తీసుకోవాలని మున్నేరు భూ నిర్వాసితుల ఐక్య వేదిక కన్వీనర్ అల్లిక వెంకటేశ్వరరావు అన్నా రు. శనివారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మున్నేరు వర ద ప్రవాహం ఇబ్బందులను నివారించేందుకు కాంక్రీట్ వాల్‌ను నిర్మిస్తున్నారని, దీని కారణంగానే అనేక మంది ఇండ్లు, ఇండ్ల స్థలాలు కోల్పోవాల్సి వస్తుందన్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఖమ్మానికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఇండ్లున్న వారికి రెండు ప్లాట్లు, ఖాళీ జాగ ఉన్న వారికి ప్లాటు ఇస్తామంటున్నారని పేర్కొన్నారు. కనీస రవాణా సౌకర్యం లేని, సుదూర ప్రాంతం లో ఖాళీ స్థలం ఇస్తామనడం బాధితులకు తీవ్ర అన్యా యం చేయడమేనన్నారు. ఇదే అంశాన్ని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లగా పనులను నిలిపి వేయాలంటూ ఉత్తర్వులిచ్చిందన్నారు. ఇప్పటికైనా న్యాయపరమైన ఆలోచన చేయాల ని, నష్ట నివారణకు సరైన నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో మున్నేరు బాధితులు పాల్గొన్నారు.

ఆపరేషన్ కగార్ ఆపాలి

పెనుబల్లి: రాస్తారోకో చేస్తున్న సీపీఎం నాయకులు

పెనుబల్లి, మే 3: మండలంలోని లంకపల్లి సెంటర్‌లో సీపీఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆపరేషన్ కగర్‌ను ఆపాలని కోరుతూ శనివారం రాస్తారోకో చేపట్టారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు, జాజిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ దోపిడి వర్గాలకు మావోయిస్టులు వ్యతిరేకంగా ఉన్నారని, అందుకు కేంద్ర ప్రభుత్వం వారిపై అణచివేత చర్యలకు పూనుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చీకటి విశ్వనాథం, నాయకులు గుడిమెట్ల బాబు, పోతినేని బుచ్చయ్య, చిలక రమణ, పోతేని కొరయ్య, సరస్వతి, పద్మ, హనుమంతరావు, పాల్గొన్నారు.

వేంసూరులో రాస్తారోకో

వేంసూరు, మే 3: ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నలిపివేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని మర్లపాడు గ్రామ రింగ్‌సెంటర్‌లో సీపీఎం, సీఐటీయూ, సీపీఐ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. దీంతో సత్తుపల్లి, విజయవాడ వైపు వాహనాలు భారీగా నిలిచిపోయాయి. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠల్‌రావు మాట్లాడుతూ కగార్ పేరుతో అడవులలో నివసిస్తున్న అడవి బిడ్డలైన ఆదివాసీలను అన్యాయంగా చంపేస్తున్నారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పిల్లి భాస్కర్, సీపీఎం మర్లపాడు గ్రామశాఖ కార్యదర్శి డంకర శ్రీను, సభ్యులు సాదు భరత్‌బాబు, బోందల యాకోబు, కావూరి భగత్‌సింగ్, మోరంపూడి వెంకటేశ్వరరావు, అర్వపల్లి వెంకటేశ్వరరావు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

వైరాటౌన్, మే 3: ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా.. ధాన్యం రైతుల ఆగచాట్లు తీరడం లేదని, ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శనివారం తల్లాడ మండలంలో రైతు సంఘం ఆధ్వర్యంలో అన్నారుగూడెం, నర్సింహారావుపేట, గోపాలపేట గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడుతున్న ఇబ్బందులను ఆయన పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. నల్లమోతు మోహన్‌రావు, బొంతు సమత, పేరసాని వెంకటేశ్వరరావు, పుల్లి వెంకటనరసయ్య, కృష్ణయ్య, చీకటి వెంకటేశ్వరరావు, కృష్ణ, రాజేష్, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

వరిధాన్యం కొనుగోలు చేయాలి

కొణిజర్ల, మే 3: వారం రోజుల నుంచి కొనుగోలు కేంద్రాల్లో వడ్లు పోసిన రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు తాల్లపల్లి కృష్ణ, సీపీఎం మండల కార్యదర్శి చెరుకుపల్లి కుటుంబరావు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పెద్దమునగాలలో కల్లాల్లో, రోడ్లపై ఆరబెట్టిన ధాన్యాన్ని సీపీఎం బృందం పరిశీలించింది. కొప్పుల కృష్ణయ్య, మంగా చెన్నారావు, జోనబోయిన అంజయ్య, చింతనిప్పు నరసింహారావు, చెరుకుమల్లి మోహన్‌రావు, అచ్చాన శ్రీనివాసరావు, పాపగంటి సుదర్శన్‌రావు, రైతులు పాల్గొన్నారు.

మామిడిలో సస్యరక్షణ చర్యలపై అవగాహన

ఎర్రుపాలెం, మే 3: మండలంలోని మామునూరు క్లస్టర్‌లోని బుచ్చిరెడ్డిపాలెం రైతువేదికలో మామిడిలో సమగ్ర సస్యరక్షణపై ఏఆర్ఎస్ మధిర శాస్త్రవేత్తలు రైతులకు శిక్షణ ఇచ్చారు. ఏఆర్ఎస్ మధిర ప్రధాన శాస్త్రవేత్త రుక్మిణి పంట అవశేషాలను కాల్చడం వల్ల కలిగే నష్టాలను వివరించారు. అనంతరం ఉద్యానదర్శిని పుస్తకాలను రైతులకు అందజేశారు. వ్యవసాయ శాఖ అధికారి బీ.సాయిశివ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మసీ రిజిస్ట్రీ ఈ నెల 5వ తేదీ నుంచి ప్రారంభం అవుతుందని, రైతులు ఏఈవోల వద్దకు వచ్చి ఆన్‌లైన్ చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఆర్ఎస్ శాస్త్రవేత్తలు టీ.భరత్, కే.నాగస్వామి, హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్ సైంటిస్ట్ జీ.విజయ్‌కృష్ణ, హార్టికల్చర్ ఆఫీసర్ విష్ణు, ఏఈవోలు కే.కృష్ణకుమారి, ఎస్.దుర్గప్రసన్న రైతులు తదితరులు పాల్గొన్నారు.

త్రివేణి విద్యార్థులకు మంత్రి, కలెక్టర్ అభినందన

విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్

ఖమ్మం అర్బన్, మే 3 : పదోతరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థులను శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అభినందించారు. జీవితంలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డైరెక్టర్స్ గొల్లపూడి వీరేంద్రచౌదరి, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, మురళీకృష్ణ, స్వప్న, ముస్తఫా, అశోక్, చార్లెస్, సందీప్ పాల్గొన్నారు.

గంగపుత్రుల సమస్యలను పరిష్కరించాలి

ఖమ్మం, మే 3: ఖమ్మం జిల్లాలో గంగపుత్రుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షుడు కన్నం ప్రసన్నకృష్ణ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం కలెక్టర్‌ను కలిసి శనివారం వినతిపత్రం అందజేశారు. గంగపుత్రుల సమస్యలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మంగారావు, సుధాకర్, వెంకట్, కృష్ణ, వేణు, మురళి పాల్గొన్నారు

'డెలాయిట్' కంపెనీలో ప్రియదర్శిని విద్యార్థులకు ఉద్యోగాలు

ఖమ్మం రూరల్, మే 3: మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ విద్యార్థులు 'డెలాయిట్ ఇండియా' నిర్వహించిన ఆన్‌లైన్ ఇంటర్వ్యూలో పలువురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల చైర్మన్ కాటెపల్లి నవీన్‌బాబు తెలిపారు. శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను కళాశాల చైర్మన్, ప్రిన్సిపల్ బీ.గోపాల్, డైరెక్టర్ వెంకటరమణ, వివిధ విభాగాల అధిపతులు అభినందించారు.

జలగంనగర్ పాఠశాలలో బడిబాట

ఖమ్మం రూరల్, మే 3: మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ జలగంనగర్ పాఠశాల పరిధిలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎంఈవో ఎం.శ్రీనివాస్, హెచ్ఎం శ్యాంసన్, ఉపాధ్యాయులు శనివారం కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయా కాలనీలో ఎంఈవో ఉపాధ్యాయులతో కలిసి ఇంటింటికెళ్లి ప్రచారం చేశారు. ఎంఈవో మాట్లాడుతూ వెన్నెల ఆనే విద్యార్థి 600మార్కులకు గాను 581 మార్కులు సాధించి రికార్డు సృష్టించిందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆదిలక్ష్మి, శైలజ, సాజిదాబేగం పాల్గొన్నారు.

కూచిపూడిలో మాన్వికి గిన్నిస్ రికార్డు

మాన్వి

రఘునాథపాలెం, మే 3 : ఖమ్మం మమత డెంటల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ వెంకటేశ్వరరావు కుమార్తె మాన్వి కూచిపూడి నృత్యంలో గిన్నిస్ వరల్డ్ రికార్డును కైవసం చేసుకుంది. ఖమ్మం నగరానికి చెందిన గుత్తికొండ మాన్వి గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన ప్రపంచంలోని అతిపెద్ద కూచిపూడి నృత్యంలో మాన్వి 4,218 మంది న